# P.R.T.U.

## వికలాంగ ఉద్యోగులకు పదోన్నతులలో 3% రిజర్వేషన్లు – విధివిధానాలు

భారత ప్రభుత్వ సూచనలు అనువర్తించుకుంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వము 30 జులై 1991 పుండి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 115 ద్వారా అన్ని ప్రభుత్వ ఉద్యోగనియామకాలలో అంగవికలురైన నిరుద్యోగులకు 3% రిజర్వేషన్‌లను అమలుపరుస్తున్న విషయము తెలిసినదే. అదే స్ఫూర్తితో పదోన్నతులలో కూడ రిజర్వేషన్లు ప్రవేశపెడుతూ 10 అక్టోబరు 2011న ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య **42**ను విడుదల చేసినది. ఈ ఉత్తర్వుల ప్రకారము

1. ఉద్యోగుల సంఖ్య 5 కన్నా ఎక్కువ ఉన్న ప్రతి ప్రభుత్వ కేడర్‌లోను పదోన్నతులలో వికలాంగులకు రిజర్వేషన్లు ఇవ్వాలి.
2. 100 పాయింట్ల పదోన్నతి రోస్టర్‌లో 6, 31 మరియు 56 పాయింట్లను వికలాంగులకు కేటాయించాలి.
3. ఈ రిజర్వేషన్లు, సదరు పోస్టుకు పూర్తిగా అర్హతలున్న వారికే ఇవ్వాలి. విద్యార్హతలలో కాని, శాఖాపరమైన పరీక్షల కృతార్ధతలో కాని ఎటువంటి మినహాయింపు ఉండదు.
4. అంగవికలురు పనిచేయలేని కొన్ని పోస్టులకు తప్ప మిగిలిన అన్ని పోస్టులలో ఈ రిజర్వేషన్ విధానము అమలుపరచాలి. ఏ డిపార్ట్‌మెంట్ అయినా దానిలోని కొన్ని కేడర్లకు ఈ రిజర్వేషన్స్ అమలుపరచుట సాధ్యం కాపోతే 90 రోజులలో ఈ ఉత్తర్వులు ఇయ్యిన శాఖనుండి మినహాయింపు(**Exemption**) కు అనుమతి పొందాలి.
5. పదోన్నతులలో వికలాంగుల 6, 31, 56 రోస్టర్ పాయింట్లలో అభ్యర్ధులు దొరకకపోతే సీనియారిటీలో అట్టడుగున ఉన్న వికలాంగ అభ్యర్ధిని సదరు పాయింట్స్‌లో ఉంచి పదోన్నతి కల్పించాలి. సీనియారిటీ జాబితాలో పైన ఉన్న అశ్యర్ధిని క్రింది రోస్టర్ పాయింట్‌కు తీసుకురాకూడదు. అతడు/ఆమెకు అతని సీనియారిటీ ప్రాతిపదికనే పదోన్నతి ఇవ్వాలి.
6. ఈ పద్ధతిలో పదోన్నతులు ప్రతికేడర్‌లో 3% వికలాంగ అభ్యర్ధులు కోటా సంతృప్తి పడేవరకు కొనసాగాలి. అట్లు పూర్తయిన వెంటనే పదోన్నతులలో వికలాంగులకు రిజర్వేషన్లు పంబంధిత కేడర్‌లో నిలిపివేయాలి.

### 7. పదోన్నతులలో వివిధరకాల రిజర్వేషన్ అమలుపరచు విధము

**(G.O.Ms. No. 23 WCDE &DW 26-5-2011)**

అ) నియామకాలలో అనుసరించినట్లే వికలాంగులకు నిర్దేశించిన 3% రిజర్వేషన్‌లో గుడ్డివారికి 1%, చెవుడు/మూగవారికి 1%, చలనాంగాల వైకల్యత లేక మస్తిష్క పక్షవాతము ఉన్నవారికి 1% చొప్పున రిజర్వేషన్లు అమలుపరచాలి. వరుసగా 3 సైకిల్స్‌లో వికలాంగులలో స్త్రీలతో సహా పై మూడురకాల అంగవైకల్యము కలవారికి పదోన్నతులలో రోస్టర్ పాయింట్‌ను క్రిందివిధంగా కేటాయించాలి. **SC, ST** లకు పదోన్నతులలో రిజర్వేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నది కావున ఈ వికలాంగ రిజర్వేషన్ కొరకు ప్రస్తుతము అమలులో ఉన్న రోస్టర్ జాబితానే కొనసాగించవచ్చును. కొత్తగా రోస్టర్ జాబితాను 1వ పాయింట్‌తో ప్రారంభించనవసరము లేదు.

| సైకిల్ | గ్రుడ్డి లేక తక్కువచూపు **(Blind or low vision)** | చెవిటి లేక మూగ **(deaf or dumb)** | చలనాంగాల లేక మస్తిష్కపక్షవాతము **(locomotor disability or cerebral palsy)** |
|---|---|---|---|
| **1-100** | **6(స్త్రీ)** | **31(జనరల్)** | **56(జనరల్)** |
| **101-200** | **106(జనరల్)** | **131(స్త్రీ)** | **156(జనరల్)** |
| **201-300** | **206(జనరల్** | **231(జనరల్)** | **256(స్త్రీ)** |

పై 100 పాయింట్లలో 3 సైకిల్స్ పూర్తైన తరువాత మరల 4వ సైకిల్ నుండి 6వ సైకిల్ వరకు ఆపైన సైకిళ్ళకు ఇదే విధానమును కొనసాగించుకోవాలి.

ఆ) ఒక ప్యానల్ లేక పదోన్నతి సంవత్సరములో ఒక వికలాంగ విభాగమునకు యెందిన అర్హుడైన అభ్యర్ధి దొరకకపోతే, మరుసటి సంవత్సరమునకు(**next succeeding year**) అదే విభాగానాకి ఆ పోస్టును **carry forward** చేయాలి. మరుసటి సంవత్సరము కూడా అర్హుడైన అభ్యర్ధి దొరకకపోతే ఈ 3 విభాగాలలోనే మరోక విభాగమునకు గ్రుడ్డి, చెవిటి, **OH** వరుసలో అంతరమార్పు(**interchange**) చేసుకోవచ్చును. స్త్రీ అభ్యర్ధి దొరకకపోతే పురుష వికలాంగునకు ఇవ్వవచ్చు.

పైమూడు విభాగములలో దేనిలోను అభ్యర్ధులు దొరకకపోతే రెండవ సంవత్సరము వికలాంగత లేని అభ్యర్ధిచే ఆ పోస్టును పదోన్నతి ద్వారా భర్తీ చేయవచ్చును.

**ఉదాహరణకు** 6వ పాయింట్ వద్ద అర్హులైన గుడ్డి స్త్రీ అభ్యర్ధి దొరకకపోతే ఆ ఖాళీని తదుపరి పదోన్నతి సంవత్సరమునకు క్యారీఫార్వార్డ్ (**carry forward**) చేయాలి. ఆ తదుపరి సంవత్సరము కూడా సదరు అభ్యర్ధి దొరకకపోతే పురుష, గ్రుడ్డి అభ్యర్ధికి ఇవ్వాలి. పురుష అభ్యర్ధి దొరకకపోతే చెవిటి, మూగవారికి వారుకూడా దొరకకపోతే **OH** అభ్యర్ధిచే పదోన్నతి ద్వారా భర్తీ చేయవచ్చును.

అదే విధముగా 31వ రోస్టర్ పాయింట్‌లో చెవిటివారికి పదోన్నతి ఇవ్వవలసియున్నది. మొదటిసారి ఆ అభ్యర్ధి దొరకకపోతే తదుపరి సంవత్సరమునకు ఆ ఖాళీని **carry forward** చేయాలి. అపుడుకూడా అభ్యర్ధి దొరకకపోతే మొదటగా **OH** అభ్యర్ధికి అవకాశమివ్వాలి. వారుకూడా దొరకకపోతే గుడ్డివారికి అవకాశమివ్వాలి. ఈ ఇద్దరు దొరకకపోతే సీనియారిటీ ప్రకారము అంగవైకల్యములేని అభ్యర్ధులచే ఆ పోస్టు భర్తీ చేయవచ్చును.

ఇట్లే 56వ రోస్టర్ పాయింట్‌వద్ద **OH** లేక మస్తిష్క పక్షవాతము ఉన్నవారికి పదోన్నతి ఇవ్వలసియున్నది. మొదటిసారి ఆ అభ్యక్ధి దొరకకపోతే తదుపరి సవంత్సరమునకు ఆ ఖాళీను **carry forward** చేయాలి. అపుడుకూడా అభ్యర్ధి దొరకకపోతే మొదటగా గ్రుడ్డివారికి తరువాత చెవిటి, మూగవారికి అవకాశమివ్వాలి. వారుకూడా దొరకకపోతే సీనియారిటీ ప్రకారము వైకల్యత లేని అభ్యర్ధికి అవకాశమివ్వాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాజ విశాల ప్రయోజనాలు ఆశించి కల్పించిన ఈ రిజర్వేషన్లు సక్రమముగా అమలై, సరియైన వ్యక్తులకు పదోన్నతులు కల్పించేటట్లు ఉపాధ్యాయులు, సంఘాల నాయకులు అప్రమత్తతో వ్యవహరించాలి.

నియామకాలలో అంగవికలురకు రిజర్వేషన్ల కొరకు అంగవైకల్యముపై ఇచ్చిన స్పష్టమైన నిర్వచనాలే పదోన్నతులకు వర్తిస్తాయి. **PWD** చట్టము నిర్దేశించిన వైకల్యతీవ్రత నిర్వచనాలే పదోన్నతులలో రిజర్వేషన్లకు అనువర్తించుకొని, వైకల్య అర్హతలను నిర్ణయించుకోవాలి.

**సి.వి.యస్.మణి**

**జిల్లా అధ్యక్షులు, పి.ఆర్.టి.యు. గుంటూరు జిల్లా**